www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 17 ఫిబ్రవరి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

పంచవటి క్షేత్రంలో అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు



5



వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం

పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు

## ప్రధాన రహదారిపై మట్టికుప్పలు

**పరకాల, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్) :** ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై వామ్మో మట్టి కుప్పలు..పరకాల నుండి ప్రధాన రహదారి హుజురాబాద్ రోడ్డు నడికుడ గ్రామానికి చేరుకునే ముందు ఓ వ్యాపారి సొంత వ్యాపారం చేసుకునేందుకు నూతనంగా పెట్రోల్ పంప్ నిర్మాణ పనులు చేపడుతు ప్రధాన రహదారిపై మట్టి కుప్పలు పోయడం జరిగింది. అర్ధరాత్రి రహదారిపై వెళ్లే వాహనదారులకు పెద్ద ప్రమాదం పొంచి ఉందని వాహనదారులు వాపోతున్నారు. బస్టాండుకు కూతవేటు దూరంలో నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ పంప్ యజమాని నూతనంగా పెట్రోల్ పంపు ఏర్పాటు కొరకు ప్రధాన రహదారిపై మట్టి కుప్పలు పోసి రోజులు గడుస్తున్న ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకున్న పాపనా పోలేదు.. ప్రమాదాలు జరగక ముందుకే ప్రాణాలు పోకముందుకే మట్టి కుప్పలు తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు వాపోతున్నారు.

నినాదం కథనానికి స్పందించిన

## మున్సిపల్ అధికారులు






నినాదం

బిట్స్ పాఠశాల విద్యార్థుల పాలిట శాపం...

**పరకాల ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్) :** పరకాల పట్టణ కేంద్రంలోని హుజురాబాద్ రోడ్ లో బిట్స్ పాఠశాల విద్యార్థులు ప్లాస్టిక్ కవర్ల పొగ తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫిర్యాదుతో వచ్చిన కథనానికి శుక్రవారం పరకాల మున్సిపల్ అధికారులు స్పందించి చెత్తను తొలగించి శుభ్రపరచి పాఠశాల యజమాన్యం కానీ పట్టణంలోని మెడికల్ షాప్ వారు కానీ ప్రధాన రహదారి రోడ్డు కు ఇరువైపులా చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవని భారీ మొత్తంలో జరిమానా విధించడం జరుగుతుందని మున్సిపల్ అధికారులు తెలియజేశారు.

## అధికారం కోసమే బండి సంజయ్ అబద్దాలు

### కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్




**కరీంనగర్, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్ ):** కేసీఆర్, కేటీఆర్ లపైన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ వ్యక్తిగత దూషణాలు చేయడం పద్ధతి కాదని, ఎంపీ హొదాలో ఉండి గసొంటి సోయిలేని మాటలు మాట్లాడటం ఏంటని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ,ఉపాధిహామీ, హరితహారం, అంగన్ వాడి, ప్రధానమంత్రి సడక్ యోజక వంటి పథకాలకు నేరుగా వచ్చే నిధులను కూడా తానే తెచ్చినట్లు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఏ పార్టీ వారు ఎంపీ హొదాలో ఉన్న కూడా వస్తాయని,గ్రామీణ ప్రాంతాల్లో పేద వర్గాలకు అదనంగా 100 రోజులు పని కల్పించాలని ఉపాధిహామీ పథకాన్ని

మిగతా2లో

ప్రజలు మెచ్చేలా ప్రతిఒక్కరూ

## కష్టపడి పనిచేయాలి

పార్లమెంటు ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీ సాధించాలి

కార్యకర్తల సమావేశంలో వొడితల ప్రణవ్



**జమ్మికుంట, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని పార్టీ కొరకు కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు సరైన సమయంలో పార్టీ పదవులు వస్తాయని జమ్మికుంటలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రణవ్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ లో పరిధిలోని ఏడు నియోజకవర్గాల కంటే హుజురాబాద్ నియోజకవర్గం లక్ష ఓట్ల పైగా ఓట్లు హుజురాబాద్ నియోజకవర్గం నుండి తీసుకురావాలని

మిగతా2లో



## భారత్ బంద్‌కు సంపూర్ణ మద్దతు

**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 16 నినాదం న్యూస్:** భారత్ బంద్ కు సంపూర్ణ మద్దతుప్రకటించిన యుఎస్ పి సిజిల్లా నాయకులు టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు, టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హాతి రామ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలనిరైతులకు కనీస మద్దతు ధర చట్టం విద్యుత్ చట్ట సవరణను రద్దు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను, అమ్మకాన్ని ఆదాయపన్ను స్లాబులను సవరించాలి, రాయితీ పరిమితిని పెంచాలని అన్నారు. సిపిఎస్ పిఎఫ్ ఆర్డిఏ లను రద్దు చేసి ,పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఎన్ఈపి-2020 ని ఉపసంహరించుకోవాలి. కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. వెంటనే మినిమం టైం స్కేల్ ఇవ్వాలని విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బావ్ సింగ్, వై నాగేశ్వరరావు, బి బాబులాల్, కె శాంతారావు, టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి చాట్ల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు హరినాథ్, యం, రాంబాబు, కొమరం, రాంబాబు, యర్ర య్య, కల్తీ కృష్ణ, హైమావతి, రవి, భోజ్య, రాందాస్, రమేష్, చిన్నేశ్వర రావు, లక్ష్మి బాయమ్మ,నరేష్ కల్తీ వసంత రావు, శివ, బాల కృష్ణ,కొమరం, వసంత రావు,లక్ష్మన్,పాపా రావు, రామయ్య,బాను చందర్, విజయశాంతి,భద్రమ్మ, స్వాతి, రాధ బాయి,సమ్మక్కతదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి...



**పాలేరు, జనవరి 16(నినాదం న్యూస్):** కుసుమంచి మండలం జీళ్ళ చెరువు గ్రామ వాసులు సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్తుండగా మహబూబాబాద్ జిల్లా సిరోలు మండలం చింతపల్లి గ్రామం వద్ద ప్రమాదానికి గురయ్యారు.జాతరకు వెళ్తున్న వాహనం ట్రబుల్స్ ఇవ్వడంతో ముందుకు నడుచుకుంటు వెళ్తున్న తల్లికూతురి పైకి ముగ్గురు వ్యక్తులతో ఎదురుగా వచ్చిన పల్సర్ బైక్ ఢీకొట్టడంతో తల్లి అక్కడికక్కడే మృతి చెందారు. కూతురికి గాయాలయ్యాయి.మృతురాలు కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన ముద్రబోయిన ఉమా (35)గా గుర్తింపు తో ఈ వార్తతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## సేవాలాల్ మహారాజ్ జయంతికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**మహేశ్వరం, ఫిబ్రవరి 16 ( నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి మర్యాదపూర్వకంగా కలిసి బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ మీర్ పేట్ సభ్యులు పూర్యానాయక్, రామ్ లాల్ నాయక్, బన్సీలాల్, హతిరం, వెంకట్ నాయక్, జగన్, కోట్యానాయక్, శంకర్ నాయకులతో శు భాకాంక్షలు తెలుపుతూ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. మీర్ పేట్, జిల్లెలగూడ, బడంగ్ పేట్, కర్మన్ ఘాట్ తదితర పరిసరాల ప్రాంతాల్లో ఉన్న బంజారాలు సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద మీర్ పేట్ లో 11 గంటలకు భక్తులు అభిమానులు నాయకులు పూజ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మేయర్ దుర్గా దీప్లాల్, డిప్యూటీ మేయర్ విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్ ఇంద్రవత్ రవి నాయక్, కో ఆప్షన్ సభ్యుడు రవి నాయక్, కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, ఉద్యోగులు, సిరిసిల్ల జిల్లా డిప్యూటీ కలెక్టర్ కిమ్యా నాయక్ హాజరుకానున్నారు. బంజారా స్నేహితులు బంధువులు కలిసి విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు.

# అధికారం కోసమే బండి సంజయ్ అబద్ధాలు

(మొదటిపేజీ తరువాయి..)

2005లో అప్పటి కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం తీసుకు రావడం జరిగిందని పేర్కొన్నారు. ఉపాధిహామీ పథకం ఇది ప్రజల హక్కన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను తాను ఇచ్చినట్లు బండి చెప్పడం హాస్యస్పదంగా ఉందని, పోస్టర్లలో ప్రధాని నరేంద్రమోడీ ని బండి సంజయ్ కించపరుస్తు న్నాడన్నారు.ఐదేళ్ల పదవి కాలంలో బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గములో జాతీయ రహదారి అయినా తెచ్చాడా, ఐఐఐటీ, నవోదయ పాఠశాల, పరిశ్రమలు, మెడికల్ కళాశాల, ఒక్క పవర్ లూం క్లస్టర్ అయిన తెచ్చావ బండి సంజయ్ అని ప్రశ్నించారు.నేను 2014 నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో అవకాశం లేని కరీంనగర్ కు బీజేపీ కేంద్ర ప్రభుత్వం ద్వారా స్మార్ట్ సిటీ తీసుకొచ్చి,వెయ్యి కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.70 ఏళ్ల ప్రజల ఆకాంక్ష అయినటువంటి సికింద్రాబాద్ మనోహరాబాద్-కరీంనగర్ కొత్తపల్లి రైల్వేలైన్ మంజూరు చేయించి ప్రస్తుతం సిద్దిపేట వరకు రైలు నడపటం జరుగుతుందన్నారు. ఎల్కతుర్తి, హుస్నాబాద్, సిద్దిపేట, ఫిట్లం వరకు జాతీయ రహదారి మంజూరు చేయించి నిర్మాణం చేయించడం జరిగిందన్నారు. కరీంనగర్ లో ఐఐటీ నిర్మాణం కోసం అప్పటి కలెక్టర్ నీతూ ప్రసాద్ భూమి కూడా కేటాయించారని, కానీ బండి సంజయ్ ఎంపీ అయ్యాక కరీంనగర్ ఐఐఐటీ కోసం నోరుమెదపలేదన్నారు. కొత్త జిల్లాలు ఏర్పాటైన తర్వాత ప్రతి జిల్లాకు ఒక నవోదయ పాఠశాల ఉండాలని, గ్రామీణ పేద వర్గాలకు చెందిన పిల్లలకు విద్య అందాలనేది లక్ష్యమని, కానీ తెలంగాణ లో 9 మాత్రమే నవోదయ పాఠశాలలు ఉన్నాయని, మరో 23 ఇవ్వాలని పదేళ్ల కాలంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదుల సంఖ్యలో లేఖలు రాశారని పేర్కొన్నారు. తెలంగాణ నుంచి నలుగురు బీజేపీ ఎంపీలు గెలిచినప్పటికి ఒక్క నవోదయ పాఠశాల కూడా సాధించలేరని పేర్కొన్నారు. రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి..పోతుంటాయి ఎవరు శాశ్వతం కాదని,బండి సంజయ్ పాదయాత్రలో వ్యక్తిగత దూషణలు మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, టెక్స్ టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, అక్కరాజు శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, బోయినపల్లి జడ్పీటీసీ ఉమాకొండయ్య, గజబింకార్ రాజన్న, జక్కుల నాగరాజు యాదవ్, మల్లారెడ్డి, సుదగోని శ్రీనాథ్ గౌడ్, బొల్లి రామ్మోహన్, సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ప్రతిభ పరీక్ష విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం...

- పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు మంచి మార్కులు సాధించాలి
- మండల విద్యాధికారి శ్రీనివాస్



**జమ్మికుంట ఫిబ్రవరి 16(నినాదం న్యూస్)** పదవ తరగతి ప్రతిభ పరీక్ష విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని మండల విద్యాధికారి బిదువు శ్రీనివాస్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జమ్మికుంట కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి ప్రతిభ పరీక్ష న్యూ మిలీనియం పాఠశాలలో మండల విద్యాధికారి శ్రీనివాస్ చేతుల మీదగా ప్రశ్నాపత్రం రిలీజ్ చేసి పరీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐగా విద్యార్థుల యొక్క సృజనాత్మకతను వెలికి తీయడం కోసం ఇలాంటి పరీక్ష నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఈ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అన్నారు. ఇలాంటి పోటీ పరీక్షలలో విద్యార్థులు చాలా చురుగ్గా పాల్గొని ఉన్న స్థానాలలో ఉండాలని వారు కోరారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి వచ్చే పబ్లిక్ పరీక్షలలో అందరూ 10% జిపిఏ తెచ్చుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు . 20 సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రతిభ పరీక్షకు ఐబిటి చుక్క రామయ్య అధ్యక్షతన నివసిస్తున్నారని వారు తెలిపారు. పబ్లిక్ పరీక్షలలో జమ్మికుంట విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకొని మండలానికి గొప్ప పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సందేశ్ పాఠశాల ప్రిన్సిపాల్ విశ్వనాథ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చేలా ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇందు కొరకు కాంగ్రెస్ కార్యకర్తలు గడపగడపకు ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారాలు ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన 6 గ్యారంటీలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలనీ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు పార్టీల అతీతంగా నిరుపేదలు లబ్ధి పొందే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పి.సి.సి.మెంబర్ పత్తి కృష్ణా రెడ్డి జమ్మికుంట టౌన్ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న సుంకరి రమేష్, పట్టణ మహిళ అధ్యక్షురాలు రేణుక శివకుమార్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి మొలుగురి, సదానందం మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎండి సలీం.యూత్ కాంగ్రెస్ సజ్జు, యన్.ఎస్.యూ ఐ. యం. డి.ఇమ్రాన్ సతీష్ రెడ్డి, మైనార్టీ సలీం పాషా ముద్దమల రవి పోతుల శ్రీనివాస్ ఎగ్గెన్ శ్రీనివాస్ కుమార్ సన్నీ పాటు జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ పాల్గొన్నారు.

## తాటిచెట్టు పైనుండి జారీ పడి గీత కార్మికునికి గాయాలు...

**జమ్మికుంట, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని రంగమ్మపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బాలసాని శ్రీనివాస్ అనే గీత కార్మికుడు తాటి చెట్టు పై నుండి జారి పడి తీవ్ర గాయాల పాలైన సంఘటన చోటుచేసుకుంది.వివరాలలోకి వెళితే రంగమ్మపల్లి గ్రామానికి చెందిన బాలసాని శ్రీనివాస్ అనే గీత కార్మికుడు పెద్దంపల్లి తాటి వనంలో తాటి చెట్టు ఎక్కి జీవనం కొనసాగిస్తున్నాడు. రోజువారి కుల వృత్తిలో భాగంగా ఎప్పటిలాగే తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకుజారీ తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలు అయ్యాయి.అక్కడే ఉన్న తోటి గీత కార్మికులు గమనించి హుటాహుటిన జమ్మికుంటలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా కుడి కాలు విరిగినట్లు తెలిపి మెరుగైన వైద్యం కోసం హన్మకొండలోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు.నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ ను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని తోటి గీత కార్మికులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.



# జమ్మికుంట మున్సిపల్ కమిషనర్‌గా ఎండి ఆయాజ్ బాధ్యతల స్వీకరణ

- **పారిశుద్ధ్యంలో జమ్మికుంటను నెంబర్ వన్ స్థానంలో ఉంచుతా.**
- **మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలి.**
- **మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్.**



**జమ్మికుంట, ఫిబ్రవరి16( నినాదం న్యూస్ ):** జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గా ఎండి ఆయాజ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మీడియాతో మాట్లాడుతూ గతంలో జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా పనిచేసి ఇటీవల బదిలీపై సిరిసిల్లకు వచ్చారని అతి తక్కువ సమయంలోనే మళ్ళీ సిరిసిల్ల నుండి జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు. జమ్మికుంట పట్టణాన్ని పారిశుద్ధం విషయంలో నెంబర్ వన్ స్థానంలో ఉంచుతానని అందుకు పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ పాలకవర్గం సిబ్బంది పట్టణ ప్రజల సహకారంతో జమ్మికుంట మున్సిపాలిటీ నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో తనదైన మార్కు చూపిస్తూ మున్సిపల్ అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమించిన మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ జమ్మికుంటను కూడా సిరిసిల్ల మున్సిపాలిటీ లాగా అభివృద్ధి చేస్తారని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ ఆయాజ్ పార్టీలకు అతీతంగా పనిచేస్తారని పట్టణంలోని సమస్యలను పరిష్కరిస్తారని ఇక్కడి ప్రజలు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. జమ్మికుంట మున్సి పాలిటీ అభివృద్ధికి మాకు జమ్మికుంట మున్సి పాలిటీ పరిధిలోని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. మున్సిపాలిటీ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# పోచమ్మ దేవాలయ ప్రారంభోత్సవంతో అతిథిగా పాల్గొన్న మేయర్

### అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్న మేయర్



**కరీంనగర్, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్ ) :** ప్రజలు ఏ శుభకార్యం చేసిన మొదటి మొక్కులు చెల్లించుకునే గ్రామ దేవత పోచమ్మతల్లి అని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలోని 19 వ డివిజన్ రేకుర్తి లో కంటి హాస్పిటర్ సమీపంలో నూతనంగా పునర్నిర్మాణం చేసిన పోచమ్మ తల్లి దేవాలయ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక కార్పొరేటర్ ఏదుల్ల రాజశేఖర్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అతిథిగా వచ్చిన మేయర్ సునీల్ రావు ను గ్రామ ప్రజలు డప్పు చప్పుల్ల మద్య ఘన స్వాగతం పలికారు. నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పోచమ్మతల్లి దేవాలయంను ప్రారం భం చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. బైర్ల పూజారులు అతిథిగా వచ్చిన మేయర్ కు అమ్మవారి కరుణ కఠాక్షాలు కలిగేలా ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్థులు మేయర్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ,ప్రతి గ్రామంలో ప్రజలు కన్నుల పండగల కొలిచే దేవత పోచమ్మతల్లి అని... అలాంటి అమ్మవారిని ప్రత్యేక భక్తి శ్రద్దలతో పూ జిస్తే గ్రామాన్ని కాపాడుతుందని తెలిపారు. ప్రతి ఏటా చాలా మంది ప్రజలు ప్రతి గ్రామంలో ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుడదని గొప్ప నమ్మకంతో బోనాలతో మొక్కులు చెల్లించుకుంటా రని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ, మాహంకాలమ్మ ఇలా చాలా అమ్మవార్లకు మన సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడెలా కొలుస్తారని తెలిపారు. అలాంటి పోచమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ ప్రారంభో త్సవంలో పాల్గొనడం అదృష్టం గా బావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోదాడలో గ్రామీణ భారత్ బంద్ సక్సెస్

- **సార్వత్రిక సమ్మెకు కదం తొక్కిన కార్మిక సంఘాలు**
- **కేంద్రం మెడలు కార్మిక కర్షకులకు న్యాయం చేస్తాం**
- **ప్రధాని మోడీ తక్షణమే రాజీనామా చేయాలి.. అఖిలపక్ష నాయకుల డిమాండ్**




**కోదాడ, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ పరుస్తున్న కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మెడలు వంచి కార్మిక కర్షక హక్కులను సాధిస్తామని కోదాడ అఖిలపక్షం నాయకులు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో సార్వత్రిక సమ్మె లో భాగంగా గ్రామీణ భారత్ బంద్ చేపట్టి మాట్లాడారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్టియు, ఐఎన్టీయూసీల ఆధ్వర్యంలో కోదాడ సిపిఐ కార్యాలయం నుండి రంగా థియేటర్ చౌరస్తా వరకు వందలాది మంది కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభ లో ఐక్య కార్మిక, రైతు సంఘాల నాయకులు వక్కవంతుల కోటేశ్వరరావు బుర్రి శ్రీరాములు, దొడ్డా వెంకటయ్య పారసీతయ్య షేక్ లతీఫ్ లు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసన చేపడుతున్న సమభవిష్యత్ లో మరెన్నో పోరాటాల కు నాంది పలుకాలన్నారు. రైతు కూలీల కోసం స్వామినాథ కమిటీ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.పేద మధ్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం 26,000 తగకుండా ఇవ్వాలని అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించవద్దని, ధరల పెరుగుదలను నియంత్రణించాలన్నారు. ప్రధాని మోడీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె సందర్భంగా కోదాడ లో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు బంద్ చేయించారు.ఆర్టీసీ బస్సు లు నిలిపివేశారు. ఎర్ర జెండాలతో నిర్వహించిన ర్యాలీ తో పట్టణంలో ఎరుపెక్కి పోయింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్. లతీఫ్, పోతురాజు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవు దొడ్డి ధనమూర్తి, సిఐటియుజిల్లా కమిటీ సభ్యులు ఎంముత్యాలు, ఎన్ రాధాకృష్ణ, ఐఎఫ్టియు నాయకులు అచ్యుతరావు ,వి నరసింహారావు, కిసాన్ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మాతంగి బసవయ్య, బొల్లు ప్రసాదు,కార్మిక నాయకురాలు గోపమ్మ, మమత తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు ఉన్నత భవిష్యత్ కోసం

# స్నేహిత కార్యక్రమం

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత



**జమ్మికుంట, ఫిబ్రవరి16( నినాదం న్యూస్ ):** విద్యార్థులు వసతి గృహాల్లో మంచి ప్రవర్తన కలిగి ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత అన్నారు.. హుజురాబాద్ క్యాంపు లోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో స్నేహితా కార్యక్రమాన్ని నిర్వహిం చగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ వసతిగృహాల్లో ఉండేటప్పుడు వారు ఏ విధంగా ప్రవర్తించాలో, మంచి ప్రవర్తన గురించి, చెడు ప్రవర్తన గురించి వారికి తెలిపారు. మండల విద్యాధికారి నర్సింహ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి మంచి ఆశయాలను ఏర్పరచుకుంటే భవిష్యత్తులో అందరికీ ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు.అనంతరం ప్రిన్సిపాల్ కె కుమారస్వామి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమయాన్ని వృధా చేయకుండా విద్యార్థులు కష్టపడి చదివి రానున్న పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాల, కళాశాలకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు,తల్లిదండ్రు లకు మంచి పేరు తీసుకురావాలని కోరారు... ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, హుజురాబాద్ మండల విద్యాధికారి నరసింహారెడ్డి, గారు ,డాక్టర్ మధుకర్ ,డాక్టర్ మౌనిక గారు పాఠశాల కళాశాల అధ్యాపక ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు..

# కోర్టుకొస్తేగాని ఎఫ్ఐఆర్ చేయరా ?

### పోలీసులతీరుపై హైకోర్టు ఆగ్రహం



**హైదరాబాద్, ఫిబ్రవరి16 (నినాదం న్యూస్):** రక్షణకోరుతూ వచ్చే ఫిర్యాదుదారులను పోలీసులు భయాందోళనలకు గురి చేస్తున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీసు స్టేషన్ కు ఎవరూ సరదాగా రారని మొట్టికాయవేసింది. పోలీసులతో ఎఫ్ఎఆర్ నమోదు చేయించడం ప్రజలకు అత్యంత కష్టతరంగా మారిందని అసహనం వ్యక్తం చేసింది. పోలీసులున్నది కేవలం ప్రజలకోసమేనని గుర్తెరగాలని హైకోర్టు కోర్టు సూచించింది. ఎఫ్ఎఆర్ విషయంలో ఇకపై ఎవరూ కోర్టుకు రాకుండా చూడాలని డీజీపీని ఆదేశించింది. పోలీసుల ప్రవర్తనాశైలి మార్చుకోవాలని సూచించింది.

# జాతర ఎఫెక్ట్... బస్సులు బంద్

### ప్రయాణికుల సహకరించాలి... డిపో మేనేజర్ శ్రీహర్ష



**కోదాడ, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా కోదాడ డిపో పరిధిలో నడపబడుచున్న సర్వీసులు దొండపాడు కేశవాపురం ,వెలిదండ, యాతవాకిళ్ళ, నరసింహుల గూడెం, మట్టపల్లి ఈనెల 25వ తారీకు వరకు రద్దు చేసినట్లుగా డిపో మేనేజర్ శ్రీ హర్ష శుక్రవారంఒ ప్రకటనలో తెలిపారు. కావున ప్రయాణికులు విద్యార్థులు సహకరించాలని కోరారు.

### జమ్మికుంట సీఐగా బాధ్యతలు

## స్వీకరించిన వరగంటి రవి

- చట్ట వ్యతిరేక పనులు చేస్తే సహించేది లేదు.
- శాంతి భద్రతల విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలి.
- సమస్యలపై బాధితులు నేరుగా పోలీస్ స్టేషన్ కు రావాలి.
- జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి.



**జమ్మికుంట, ఫిబ్రవరి 16:** జమ్మికుంట పట్టణ సీఐగా వరగంటి రవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం రామగుండంలో విధులు నిర్వహించిన వరగంటి రవి బదిలీపై జమ్మికుంటకు వచ్చారు. జమ్మికుంటలో విధులు నిర్వహించిన బార్పాటి రమేష్ బదిలీపై వెళ్లారు. శుక్రవారం జమ్మికుంట పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టిన సీఐ రవి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. చట్టం ఎవరికి చుట్టం కాదని చట్టం దృష్టిలో అందరూ సమానమే అని అన్నారు. పైరవీలకు తావు లేదని శాంతి భద్రతల పరిరక్షనే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన అన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ ను వచ్చి తమను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. బాధ్యతలు చేపట్టిన సీఐ రవికి జమ్మికుంట పట్టణ ఎస్ఐ రాజేష్ పోలీస్ స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## మిర్యాలగూడ డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 16:-(నినాదం న్యూస్ )** మిర్యాలగూడ డిఎస్పీగా కె. రాజశేఖర్ రాజు శుక్రవారం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో బదిలీపై వెళు_న్న పి. వేంకటగిరి నుండి బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ ఎసిపి పని చేస్తున్న ఆయన బదిలీపై మిర్యాలగూడకు వచ్చారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు. సైబర్ నేరాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. శాంతిభద్రతల, దొంగ తనాల నివారణలో ప్రజా సహకారం అవసరమన్నారు. ఆయనకు ఒన్, టూ, రూరల్ ఇన్స్పెక్టర్లు దుర్గాప్రసాద్, నాగార్జున, వీరబాబు, ఎస్ఐలు స్వాగతం పలికారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి...



**కోదాడ, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందని అనంతగిరి మండల ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూస్కుశీనివాస్ రెడ్డి లు అన్నారు. మండల పరిధిలోని పాలవరం గ్రామంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో 10 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులకు సంబంధించిన సిసి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం వారిరువురు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి రామకోటయ్య,మొక్కు కాశీ గౌడ్,బెల్లంకొండ పరశురాములు, మట్టపల్లి సైదులు,రెడ్డిమల్ల ఏడుకొండలు,గ్రామ కార్యదర్శి రజిత,తదితరులు పాల్గొన్నారు.

# మీ భవిష్యత్ మీ చేతుల్లోనే...






- ఓటు ద్వారా ఇచ్చిన అధికారంతోనే ఓటు వేయడమే కాకుండా సరైన నాయకున్ని ఎన్నుకోవాలి
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హరిచందన దాసరి .

**నల్గొండబ్యూరో, ఫిబ్రవరి 16( నినాదం న్యూస్ ):** "మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది ఓటు ద్వారా ఇచ్చిన అధికారంతోనే అన్ని నిర్ణయించబ డతాయి. అందువల్ల ప్రతి ఒక్కరు ఓటు వేయడమే కాకుండా సరైన నాయకున్ని ఎన్నుకోవాలి" అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హరిచందన దాసరి కళాశాల విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఎన్నికల పై నిర్వహించిన స్వీప్ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల విద్యార్థులకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత మొదటిసారిగా




వచ్చిన ఓటు హక్కు అనే అధికారం ద్వారా నే నిత్యజీవితంలో అన్ని వస్తాయని ,దీనిని దృష్టిలో ఉంచుకొని ఎవరిని ఎన్నుకోవాలో నిర్ణయించుకోవాలని అన్నారు. మనం ఎన్నుకున్న పాలకుల ద్వారానే పరిపాలన జరుగుతుందని, అందువల్ల అందరూ ఓటు వేయాలని, సరైన వారికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. " అధికారం మీ చేతుల్లోనే ఉంది.ఓటు అనే అధికారం ద్వారానే వ్యవస్థ లో అన్ని నిర్ణయించబడుతాయి". అని అన్నారు. ఒక్కోసారి ఒక్క ఓటుతో నిర్ణయం ఆధారపడి ఉంటుందని అన్నారు. విద్యార్థుల చదువు, లక్ష్యసాధనపై ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలని, ఎంతో మంది ఆటో డ్రైవర్ల పిల్లలు ,హమాలీ పని చేసే వారి పిల్లలు సైతం ఐఏఎస్ లు అయ్యారని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మనం ఎన్నుకునే లీడర్ల ద్వారానే విద్య అవకాశాలు సైతం వస్తాయని, భవిష్యత్తును నిర్ణయించే ఓటును సక్రమంగా వినియోగించుకోవాల్సిన బాధ్యత యువ ఓటర్ల పై ఉందని పునరుద్ఘాటించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్,జెడ్పి సీఈవో ప్రేమ్ కిరణ్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్ ,స్వీప్ నోడల్ అధికారి అరుణ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వీప్ అవగాహన కార్యక్రమానికి హాజరైన విద్యార్థులచే ఓటు ప్రతిజ్ఞ చేయించారు.

## డబ్బులు అడిగినందుకే ఆరోపణలు: ఉపేంద్ర శర్మ అవకాశవాది

- 28 సంవత్సరాలుగా దేవాలయ నిర్వహణ చేస్తున్నాం
- మీడియా సమావేశంలో సాయి సేవ సమితి ట్రస్ట్ సభ్యులు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** దేవాలయం డబ్బులు అడిగినందుకే ఆలయ చైర్మన్ సవరాల సత్యనారాయణ పై లేని పోని ఆరోపణలు చేస్తున్నాడని , అందులో ఎటువంటి వాస్తవం లేదని సాయి సేవ సమితి ట్రస్ట్ సభ్యులు మాజీ సూర్యాపేట శాసనసభ్యుడు దోస పాటి గోపాల్, ఉప్పల రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట పట్టణం సాయిబాబా దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...... దేవాలయంలో పనిచేసే ఉపేంద్ర శర్మ దేవాలయం నగదు సుమారు 3 లక్షల రూపాయలు వాడుకున్నాడని ఆ నగదు అడిగినందుకు ఆరోపణలు చేస్తున్నాడని ఆరోపించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో గత 28 సంవత్సరాలుగా శ్రీ సాయి సేవా సమితి ట్రస్టు దేవాలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ తన సమయాన్ని కేటాయించి ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ఆయనపై ఆరోపణలు చేయడం పట్ల తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు విశ్వేశ్వర శర్మ, గంగాధర శర్మ, సమితి ట్రస్ట్ సభ్యులు రేఖ సత్యం, నూక వెంకటేశం, చిన్న పురుషోత్తం , పటేల్ నరసింహారెడ్డి, లక్ష్మయ్య, సత్యనారాయణ, ఇతరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత

# వసతి గృహ అధికారులదే..

### జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్

**నల్గొండ బ్యూరో ,ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకో వాల్సిన బాధ్యత సంక్షేమ వసతి గృహాల అధికారులపై ఉందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఉదయాదిత్య భవన్ సమావేశ మందిరంలో సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, సంక్షేమ వసతి గృహాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత,





వసతి గృహాల పరిశుభ్రత, హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు,ఆరోగ్యం తదితర అంశాలపై సమీక్షించారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడమే కాకుండా, నాణ్యమైన భోజనంతో పాటు, వారి ఆరోగ్య, సంక్షేమం దృష్ట్యా అవసరమైన అన్నిచర్యలను తీసుకోవాలని ఆదేశించారు. ప్రతివిద్యార్థిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. వివి ధ సంక్షేమశాఖల అధికారులు,విద్యాశాఖ అధి, కారి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి తదితరులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల విద్య, సంక్షేమం కోసం తీసు కుంటు న్న చర్యలు తదితర అంశాలపై వివరించారు.

# సేవాలాల్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి



**మహేశ్వరం, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కోర్ర మోతిలాల్ నాయక్ అన్నారు. సేవాలాల్ బంజారా సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు అధ్యక్షా జరిగిన సేవాలాల్ జయంతి సైదాబాద్ మండలం సింగరేణి కాలనీలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ముఖ్య అతిథులు అడిషనల్ ఎస్పి రామ్ దాస్ తేజ, డాక్టర్ రాజన్న, సైదాబాద్ సీఐ రాఘవేంద్ర, సైదాబాద్ ఎస్సై ముజీరాం నాయక్, అడ్వకేట్ ఆంజనేయులు చారి, అగ్రికల్చర్ ఆఫీసర్ యాదగిరి నాయక్, నందు లాల్ నాయక్, గోపాల్ నాయక్, సంఘం నాయకులు గణేష్ నాయక్, జూక్కి బాయ్, శాంతి బాయ్, తార్య నాయక్, కాలనీ పెద్దలు కలిసి సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నాయకులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించి భోగ్ బండారో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు గత దశాబ్దాలుగా ఒకే రోజు ఒకేసారి ప్రపంచం మొత్తం జరుపుకోవాలని సంఘ నాయకులు విద్యార్థి సంఘ నాయకులు ఉద్యోగ సంఘ నాయకులు పోరాట ఫలితమే ఫిబ్రవరి 15 నుండి 21 వరకు ప్రపంచ దేశాల్లో ఘనంగా నిర్వహించాలన్నారు. గల్లి నుండి ఢిల్లీ దాటి ప్రపంచవ్యాప్తంగా సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15న ఘనంగా జరుపుకుంటున్నారని అదేవిధంగా సేవాలాల్ జయంతి సెలవు దినంగా ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పంచవటి క్షేత్రంలో అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు

- అమ్మవారికి 70 గ్రామాల మహిళలు బోనాల ఊరేగింపు
- సూర్య భగవానునికి ప్రత్యేక అభిషేకం



**రాయికోడు ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** న్యాల్కల్ మండలంలోని రాగావాపూర్ చౌరస్తా పులుకుర్తి బ్రిడ్జి మాంజీర నది సమీపంలో వెలిసిన శ్రీ సిద్ధి సరస్వతి ఆలయం, పంచవటి క్షేత్రంలో శుక్రవారం రథసప్తమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సకల మత స్థాపిత శ్రీ శ్రీ సద్గురు కాశీనాథ్ బాబా ఆధ్వర్యంలో సూర్య భగవానునికి అభిషేకం, తదితర హెూమము, పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయంలో గత వారం రోజుల నుండి కొనసాగుతున్న సప్తహ భజన కార్యక్రమాన్ని ముగించారు. పంచవటి క్షేత్రంలో గత మూడు రోజులుగా సరస్వతి అమ్మవారికి 70 గ్రామాల మహిళలు బోనాల ఊరేగింపు, మరియు సరస్వతి అమ్మవారి డోలారోహణము, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమాలను బాబా ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు దేవాలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆలయ ప్రధాన ప్రధాన పురోహితులు అయ్యప్ప స్వామి ఆధ్వర్యంలో పురోహితుల బృందం సభ్యులు కార్యక్రమాన్ని కొనసాగించారు. పంచవటి క్షేత్రమంతా భగవాన్ నామస్మరణతో మార్మోగిపోయింది. కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల భక్తులు వేల సంఖ్యలో హాజరయ్యారు. పంచవటి క్షేత్రంలో శ్రీ సరస్వతి మాత ఆలయము, ద్వాదశ జ్యోతిర్లింగాలు, సాయిబాబా దేవాలయం, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయము, శ్రీ సూర్య భగవాన్ ఆలయాలు ఉన్నాయి. ఈసందర్భంగా ఉదయం నుండి ఆలయానికి వివిధ గ్రామాల భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి తమ తమ మొక్కలను చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సద్గురు కాశీనాథ్ బాబా మాట్లాడుతూ లోక కళ్యాణం కొరకే శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవము, సూర్య భగవాన్ జయంతి సందర్భంగా రథసప్తమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాయికోడ్ మండలం జింబిగి కే గ్రామానికి చెందిన పత్రిక విలేకరి ఓగ్గు విట్టల్ కుటుంబ సభ్యులు శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహెూత్సవం సందర్భంగా గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు దేవాలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సద్గురు కాశీనాథ్ బాబా తో పాటు వివిధ గ్రామాల భక్తులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర సర్కారు
- కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్




**కరీంనగర్, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్ )**
కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న కార్మిక సంఘాలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కార్మికం చట్టాలను కాలరాస్తోందని పేర్కొన్నారు.రైల్వేశాఖలో 6లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని స్వయానా రైల్వే మంత్రి చెబుతున్నారని, రైల్వేశాఖలో ఖాళీలను ఎందుకు భర్తీ చేయడం లేదన్నారు. రైల్వేను అంబానీ, ఆధానీలకు దారాదత్తం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సైతం లక్షల కొద్దీ ఉద్యోగ ఖాళీలున్నాయని అన్నారు.కార్మికులంతా ఐక్యంగా ఉండి సమస్యల సాధన కోసం పోరాడి హక్కులను సాధించుకోవాలని సూచించారు.కార్మికుల పక్షాన నిలిచి సమస్యల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఉద్యమిస్తోంది పేర్కొన్నారు.హర్యానా రైతులు ఢిల్లీలో ధర్నాలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం పోలీసు బలగాలతో టియర్ గ్యాస్ ప్రయోగించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.



## దేశవ్యాప్త బంద్ విజయవంతం

**మహేశ్వరం, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్)**
కేంద్ర కార్మిక సంఘాలు, ఇండిపెండెంట్ ఫెడరేషన్లు మరియు సంయుక్త కిసాన్ మోర్చాఉమ్మడిగా హైదరాబాద్ కంచన్ బాగ్ లో బీడీఎల్, బి డి ఈ యు ( సిఐటియు) అధ్యక్షులు బాబురావు ఆధ్వర్యంలో ఉద్యోగస్తులు నాయకులతో కలిసి ప్లే కార్డ్ పట్టుకొని నిరసనలు చేశారు. శుక్రవారం అఖిల భారత గ్రామీణ బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మిక కర్షకుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షాపూరిత విధానాలను నిరసిస్తూ ఈ పిలుపుని ఇవ్వడం జరిగిందన్నారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు ఇన్సూరెన్స్ ఉద్యోగులుగా ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంద్ కార్యక్రమానికి పూర్తిగా సంఘీభావాన్ని ప్రకటిస్తున్నాము. ఈ కార్యక్రమంలో అడిషనల్ జనరల్ సెక్రెటరీ టి. సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. మురళి, ట్రెజరర్ ఎం. రవీందర్, తెలంగాణ యూనియన్ అధ్యక్షులు దానకర్ణ చారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి సిబి 15లో నిరసనలు



**మహేశ్వరం, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్)**
దేశ వ్యాప్తంగా 200 కార్మిక సంఘాలు భారత గ్రామీణ బంద్ కు పిలుపు సిటీ బ్రాంచ్ - 15 ఎల్ఐసి ఉద్యోగస్తులు సంఘీభావం తెలుపుతూ నెల 9న నుండి భోజన విరామ సమయములో నిరసన తెలియ చేసారు. ఈ రోజు డివిజన్ నాయకుడే మద్దిలేటి, ఆరుపతయ్య, గిరిధర్, మైథిలి, సూచనల మేరకు బడ్జీ ధరిస్తూ. భోజన విరామ, సవయములో అఖిల భారత కిసాన్ మార్చ్ కి సంఘీభానము ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఎల్ఐసి సిటీ బ్రాంజ్ -15 ఉద్యోగులు నినాదాలు చేసారు. వీటితో పాటు బ్రాంచ్ నాయకుల చంద్రశేఖర్, రవీందర్ రఘురామన్, పద్మావరి, పరలక్ష్మి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విధిస్తున్న. జీఎస్టీ రద్ద చెపూతన పెన్షన్ ఇన్సురెన్స్ ప్రీమియంపై విధానాన్ని రద్దు చేయాలని, వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. సిటి బ్రాంజ్ -15 కొత్త రిక్రూట్ మెంట్స్ చేపట్టాలని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో చంద్రశేఖర్, రవీందర్, రఘర్వేన్, పద్మావతి, వరలక్ష్మి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానేర్ రివర్ ఫ్రంట్ పూర్తి చేసేందుకు నిధులు కేటాయించండి

**అసెంబ్లీలో మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్**



**కరీంనగర్, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్ ):** కరీంనగర్ పట్టణాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 2016,17 సంవత్సరంలో అప్పుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రపంచ స్థాయి పర్యాటకులను ఆకర్షించే విధంగా మానేరు వాగుపై 450 కోట్లతో మానేరు రివర్ ఫ్రంట్ అనే ఒక గొప్ప ప్రాజెక్టును తీసుకువచ్చిందని దానిలో భాగంగా దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటగా తీగల వంతెనను కూడా నిర్మించిందని అన్నారు. నీటిపారుదల మరియు పర్యాటక శాఖల సమన్వయంతో టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకొని 70 శాతం పనులు కూడా పూర్తి చేశామని అన్నారు. మరో 39 శాతం పనులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పూర్తయితే కరీంనగర్ ఒక పర్యాటక కేంద్రంగా మారబోతుందని ఆశ భావం వ్యక్తం చేశారు.



## నూతన డిఎస్పి, సిఐలకు ఘన స్వాగతం

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 16( నినాదం న్యూస్):** కోదాడ ఫిట్నెస్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడ డివిజన్ కు నూతనంగా డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన మామిళ్ళశ్రీధర్ రెడ్డి, రూరల్ సీఐ. రజిత రెడ్డి లను క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుష్ప గుచ్చాలు అందజేసి, ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ డివిజన్ లో ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించి వారి మన్నానాలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫిట్నెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్, సెక్రటరీ ఆలేటిరాంబాబు,వైస్ ప్రెసిడెంట్లు డాక్టర్ చైతన్య, ఖాజా హుస్సేన్,జాయింట్ సెక్రటరీ సత్య,ట్రెజరర్.అజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రథసప్తమి వేడుకలు



**చింతపల్లి ,ఫిబ్రవరి 16 ( నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం, మండలంలోని వింజమూరు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ హరి హర క్షేత్రంలో శుక్రవారం రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిహర క్షేత్రంలో సూర్యనారాయణ మూలమంత్ర సహిత ఆదిత్య హృదయ మహా యజ్ఞాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని భక్తులు తమ పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో శ్రీ హరి హర క్షేత్ర కమిటీ చైర్మన్ కావేటి సుధా శ్రీనివాస్, కావేటి యాదమ్మ ఫకీర, తెరటి పల్లి గురునాథం దంపతులు, చెట్లపల్లి సత్యనారాయణ దంపతులు, డాక్టర్ కల్వకోలు మోహన్ రెడ్డి దంపతులు, వంగాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ ఇన్స్పెక్టర్‌గా జూకూరి సైదులు బాధ్యతలు స్వీకరణ




**నూతనకల్ ఫిబ్రవరి 16 నినాదం న్యూస్:** నూతనకల్ పోలీస్ ఠాణ సబ్ ఇన్స్పెక్టర్ గా జూకూరి సైదులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు నల్లగొండ స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సైదులు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరికీ సమన్వయం జరిగేలా చూస్తానని అన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఎస్సై సైదులు తెలిపారు.పోలీసు సిబ్బంది నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై నరేష్ కు సూర్యాపేట ఎస్పీ ఆఫీసుకు అటాచ్ చేశారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు...

**కోదాడ, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్) :** రథసప్తమి వేడుకలను కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల ఆర్జే అపార్ట్మెంట్లో మహిళలు అపార్ట్మెంట్ సభ్యులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అపార్ట్మెంట్ ఆవరణలో బోనం ఉండి ప్రత్యేక పూజలు చేశారు. మాఘ సప్తమి నుంచి రానున్న ఆరు మాసాలు ఉత్తరాయణ పుణ్యకాలంగా పరిగణిస్తారని ,జీవరాసులు సుభిక్షంగా మనుగడ సాగించాలని సూర్య భగవానుడిని పూజించారు. లోకంలో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని కోరుకున్నట్లుగా తెలిపారు . ఈ



కార్యక్రమంలో ఆర్జే అపార్ట్మెంట్ అధ్యక్షులు నాగేశ్వరరావు ,కోశాధికారి నాగరాజు ,చలిగంటి లక్ష్మణరావు, పద్మ ,లక్ష్మి, రామ తులసి, వినీత, కళ్యాణి ,వెంకటలక్ష్మి, అపార్ట్మెంట్ మహిళలు పాల్గొన్నారు.

# నేటినుంచి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు

**మునగాల,ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని బరాఖత్ గూడెం శ్రీ స్వయంభు వెంకటేశ్వర స్వామి తిరుకళ్యాణ మహోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు బరాఖత్ గూడెం యూత్ కాంగ్రెస్ మరియు గ్రామ పెద్దలు శుక్రవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఫిబ్రవరి 15 నుంచి 24 వరకు రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి విశిష్ట అతిథిగా నీటిపారుదల పౌరసరపాల శాఖల మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ముఖ్యఅతిథిగా కోదాడ శాసనసభ్యులు నలమాధ పద్మావతి లు హాజరవుతున్నారని తెలిపారు. వీరితోపాటు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మునగాల ఎంపీడీవో, ఎంపీపీ, ఎమ్మార్వో, ఎంపీటీసీ, మునగాల సిఐ,ఎస్ఐ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవాలయ కమిటీ చైర్మన్ లు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల నిర్వహణకు సహకరించిన




దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రాంత ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, క్రికెట్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మల్లాపూర్ ఎస్సై, ఎంపీడీవోలను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మల్లాపూర్, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** మల్లాపూర్ నూతన ఎస్సై గా నియమితులైన కిరణ్ కుమార్ గౌడ్ అలాగే నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన నల్ల రాజేందర్ రెడ్డిని కలిసి వారికి శాలువా తో సన్మనం చేసి పుష్పగుచ్చం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అలాగే పలు విషయాలపై చర్చించారు. వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బోయిని హన్మాండ్లు, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బైరవేణి, శశి గౌడ్, ప్రధాన కార్యదర్శి జావిడి రాజారెడ్డి, మిణుగు నరేష్, వినయ్ రెడ్డి, గడ్డం నరేష్ రెడ్డి, సాంగ సందీప్ యాదవ్, నగరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు

## 140 క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత...

**కోదాడ, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** అక్రమంగా ఓ ఇంట్లో నిల్వ ఉంచిన 140 క్వింటాల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీన పరుచుకున్న సంఘటన కోదాడ మండల పరిధిలోని నెమలిపురి కాలనీలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం నెమలిపురి కాలనీలో చింతారెడ్డి కోటిరెడ్డి అనే వ్యక్తి పాత ఇంట్లో సుల్తానీ రాంబాబు అనే వ్యక్తి అక్రమంగా 350 బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై అనిల్ రెడ్డి తన సిబ్బందితో దాడి చేయగా ప్రజా పంపిణీ బియ్యం కలిగి ఉండగా స్వాధీన చేసినట్లుగా తెలిపారు. సుమారు 140 క్వింటాల వరకు బియ్యం ఉన్నట్లు తెలిపారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.



# మంచినీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

● జిల్లా కలెక్టర్ తేజస్ను నందలాల్ పవర్



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** వచ్చే వేసవి కాలంలో మంచి నీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వచ్చే వేసవి కాలంలో ఏ ఒక్క గ్రామ పంచాయతీలో మంచినీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఐ .డి. ఒ.సి. ప్రజావాణి హాల్లో ప్రత్యేకాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే గ్రామపంచాయతీ ఫండ్స్ తో గ్రామపంచాయతీ పనులు పూర్తి చేసి మంచినీటిని ప్రతి ఇంటికి అందించాలని తెలిపారు. ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో తెలుసుకొని సోమవారంలోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తెలంగాణకు హరితహారం లో భాగంగా నర్సరీలలో జర్మనేషన్ తక్కువగా ఉన్నచోట పెంచాలని తెలిపారు. జర్మనేషన్ 90 శాతం ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు.లేబర్ వెజ్ పెంచాలంటే కుంటల్లో, చెరువులతో పాటు కాలువలలో పూడికతీత పనులను, అటవి శాఖ భూముల్లో ఉపాధిహామీ పనులు చేపట్టాలని తెలిపారు.ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి సంబంధించి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వాటిని పరిశీలన చేసి మొదటి స్థాయి నమోదు పూర్తి చేయాలన్నారు. మొదటి స్థాయి పరిశీలన అనంతరం తరువాత స్థాయిలో కలెక్టర్ లాగిన్ కు చేరుతుంది అన్నారు. దీనికి సంబంధించి చివరి తేదీ అంటూ ఏదీ లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంచిత గాంగ్వార్, డి ఆర్ డి ఓ ఉమాదేవి, జడ్పీ సీఈవో యాదయ్య, అడిషనల్ డి ఆర్ డి ఓ నాగేంద్ర , ఎంపీ లు, ఏపీవోలు మిషన్ భగీరథ ఈ ఈ మేఘా రెడ్డి, డిపిఓ, డి ఎల్ పి ఓ,లు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టడం పట్ల హర్షం

● డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16(నినాదం న్యూస్) :** బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించడంలో కుల గణన కీలక పాత్ర పోషిస్తుందని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ కుల గణన బిల్లు ప్రవేశ పెట్టడం పట్ల శ్రీ రంగపూర్ జెడ్పీటీసీ వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఈ అంశం ప్రధానంగా చేర్చడం కులగణనను చేపడతామని చెప్పిన మాటలు తూచా తప్పకుండా అమలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. చాలా రాజకీయ పార్టీలు విస్మరించే వర్గాలను కూడా మేనిఫెస్టోలో చేర్చడం కేవలం కాంగ్రెస్ కు మాత్రమే సాధ్యమైందని ఆ విశ్వాసంతో ప్రజలు అధికారం అప్పగించారని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను ఒకటి ఒకటిగా నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షి లకు అభినందనలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల మేనిఫెస్టో ముఖ్య సాధన అని కాంగ్రెస్ నమ్ముతుందని కుల గణనతో వెనుకబడ్డ వర్గాల ఆకాంక్షల నెరవేరుతాయని ముఖ్యంగా బీసీ కులాలకు న్యాయం జరుగుతుందని రాజకీయ రంగంలో మరిన్ని అవకాశాలు వస్తాయనే ఆశాభావాన్ని రాజేంద్ర ప్రసాద్ వ్యక్తం చేశారు.

## ఆర్టీసీ బెస్ట్ డ్రైవర్గా జయరాములు



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** వనపర్తి ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహించే జయరాములు (ఈ150094)కు ఆర్టీసీ బెస్ట్ డ్రైవర్ గా ఎంపికయ్యారు. పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన జయ రాములు గత 27 సంవత్సరాల 6 నెలలుగా ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ సురక్షిత డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులకు సురక్షితమైన సుఖాంతమైన ప్రయాణ సౌకర్యం కల్పించారు. ఈ మేరకు శుక్రవారం ప్రమాదరహిత దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి ఆర్టీసీ డిపోలో ఆయనకు డిఎం వేణుగోపాల్ సిఐ దేవేందర్ గౌడ్ మహిళా డిగ్రీ కళాశాల లెక్చరర్ దామోదర్ రెడ్డి సహచర కార్మికులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. 1996లో వనపర్తి ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా బాధ్యతలు చేపట్టి నేటికీ ప్రయాణికులకు గాని బస్సులకు గాని ఎలాంటి ప్రమాదం కల్పించకుండా సురక్షిత డ్రైవింగ్ చేశాడని డిపో మేనేజర్ వేణుగోపాల్ కొనియాడారు. కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి

**పరకాల ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్) :** పరకాల అభివృద్దే తన లక్ష్యంగా పరకాల నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడైన పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి శుక్రవారం హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా వారితో పాటు పరకాల మాజీ ఎంపీపీ పావుశెట్టి సుకన్య, బిజెపి నాయకులు దుబాసి వెంకటస్వామి, బలబద్ర రాజు, దేవు శ్రీను కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యేగా రెండు సార్లు పరకాల సర్పంచ్ గా , ఒకసారి జెడ్పీటీసీగా, ఉమ్మడి వరంగల్ జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్, ఎమ్మెల్యేగా పనిచేసిన మొలుగూరి బిక్షపతి తెలంగాణ ఉద్యమకారుడు, పలువురిని ఎమ్మెల్యేగా గెలిపించిన ఘనత, పరకాలలో రాజకీయ చక్రం తిప్పగల వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్తేజంతో పాటు కాంగ్రెస్ బలోపేతం అవుతుందని పలువురు చర్చించుకుంటున్నారు.





## నూతన డిఎస్పీని సన్మానించిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** సూర్యాపేట నూతన డిఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన జి. రవిని శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర మీడియా ఇన్చార్జి తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా గతంలో సూర్యాపేట ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం శాలువా కప్పి పుష్ప గుచ్చాన్ని అందజేశారు. చందుపట్ల గ్రామ ఎంపిటిసి కోడి బంద్లయ్య , బసిపంగు సునీల్ వాసు శుభాకాంక్షలు తెలిపారు.

## ద్విచక్ర వాహనాలపై స్పెషల్ డ్రైవ్...



**కోదాడ, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** ద్విచక్ర వాహనాలపై కోదాడ పట్టణ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కోదాడ పట్టణ సిఐ టి .రాము, ఎస్సై ఏ. రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ డ్రైవ్ లో నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలు, సైలెన్సర్ లు మార్పు చేసి విచ్చలవిడిగా తిరుగుతూ ధ్వని కాలుష్యం, శబ్ద కాలుష్యం చేస్తున్న 53 ద్విచక్ర వాహనాలు, స్వాధీనం చేసుకుని వాటి యొక్క పత్రాలను తనిఖీ చేసి చలానాల విధించినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా సిఐ రాము మాట్లాడుతూ.... పట్టణ యువకులు ఎవరూ కూడా నెంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలు సైలెన్సర్లు మార్పు చేసి రోడ్లపై వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మిర్యాలగూడ మునిసిపల్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన యూసఫ్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** మిర్యాలగూడ మునిసిపల్ కమిషనర్ గా ఎండి. యూసఫ్ శుక్రవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. జిహెచ్ఎంసిలో డిప్యూటీ కమీషనర్ గా, ఇబ్రహీంపట్నం కమీషనర్ గా పని చేసిన రాష్ట్రంలో కమిషనర్ల బదిలీల్లో భాగంగా మిర్యాలగూడ వచ్చారు.



ఆయనకు ఎఇ ఆశీమ్ బాబా, రెవిన్యూ ఆఫీసర్ కళ్యాణి, అకౌంటెంట్ దేవి, పర్యావరణ ఇంజినీర్ శేత లు స్వాగతం పలికారు. మునిసిపల్ కమీషనర్ పూర్ణచంద్రతో సహా మునిసిపల్ ఇంజనీర సాయి లక్ష్మి, ఎఇ ఆశీమ్ బాబాలు కూడ బదిలీ అయ్యారు.



## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడుల పంపిణీ

**కేసముద్రం ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** కేసముద్రం గ్రామానికి చెందిన సోసకండ్ల ఐశ్వర్య పుట్టిన రోజు సందర్భంగా వారి తల్లితండ్రులు సోసకండ్ల రామ చంద్రారెడ్డి, రాధిక లు, జి.ప్ర.ప.సే.పా కేసముద్రం( వి) లోని 10 వ తంగతి చదువు చున్న 32 మంది విద్యార్థులక,పరీక్ష ప్యాడ్లు, రెండు పెన్నుల చొప్పున ప్రతి విద్యార్థికి అంద జేసినారు. విద్యార్థులు కష్టపడి చదివి 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉజ్వల భవిష్యత్తుకు 10వ తరగతే తొలిమెట్టు అని ప్రధానోపాధ్యాయులు కొత్త జగన్మోహన్ రెడ్డి అన్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సత్యనారాయన, రమేష్, నాగయణి పద్మలత, పార్వతి, జ్యుతి, రామయ్య, , పాల్గొన్నారు. విద్యార్థులకు ఉపకరించే పరికరాలు ప్రతి సంవత్సరము వారి కుమార్తెల పుట్టిన రోజుకు పురస్కరించు కోని అందించడం అనే మంచి కార్యక్రమము చేస్తున్నామని వారు తెలిపారు.

## దళితుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం



**పరకాల ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్) :** పరకాల పట్టణ కేంద్రంలోని స్వర్ణ గార్డెన్ యందు పరకాల నియోజకవర్గం బొచ్చు దిలీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలకల శ్రీనివాస్ మరియు బండి మొగిలి మచ్చ దేవేందర్ కొడపాక రాజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులు అందరం కలిసి అంబేద్కర్ ని దేవునిగా కోలువ వలిసిన అవసరం ఉంది దళితులందరు ఐక్యతతో ఉంటే అన్ని సాధించుకోవచ్చు భారతరజ్యాంగాన్ని రచించిన మహనుభావుడు అంబేద్కర్ భారతదేశ స్థితి గతులను అన్ని తెలుసుకొని మనదేశానికి రాజ్యం అవసరమో మాత్రమే లీకించినరు ఈరోజు మనమందరం రోడ్లమీదకు వచ్చి మన హక్కులను ధైర్యంగా అడిగి సాధించుకుంటున్నామంటే అది అంబేద్కర్ యొక్క దయ మనకు గౌరవం ఈ సమాజంలో ఇస్తూ అది అంబేద్కర్ మాత్రమే అనేది మనం తెలుసుకోవాలి రాష్ట్రంలో మనకు సహకరించే పార్టీలకు మనం సహకరించాలి మన ఆస్తిత్వా ఈకార్యక్రమంలో దళిత సంఘ నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది.

## తహసీల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు




**కేసముద్రం ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** ఇనుగుర్తి మండలానికి నూతన తహసిల్దార్ మేదరమెట్ల శైలజ నుమండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ తో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్ మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడిన ఇనుగుర్తి మండలంలో సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. తాసిల్దార్ స్పందిస్తూ అందరి సహకారంతో పరిష్కారంలో ముందుంటాన న్నారు.తహసిల్దార్ ను కలిసిన వారిలో గంజి రాజేందర్ రెడ్డి, చిన్నాలకట్టయ్య, రాము ఉన్నారు.

# ప్రశాంతంగా కార్మికుల సమ్మె

**కేసముద్రం ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న దేశవ్యాప్త కార్మిక సమ్మె లో బాగంగా కేసముద్రం మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు అంబేద్కర్ సెంటర్ లో మానవ హారం నిర్వహించారు.ఇట్టి గ్రామీణ బందులో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర రావు పాల్గొన్నారు. ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు మాట్లాడుతూ కార్మికులు అనేక సమస్యల పై పోరాటం చేస్తున్నారని, కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం కార్మిక హక్కులను కాలరాస్తు, వారి సంక్షేమానికి ఏ మాత్రం ఉపయోగపడక వారిని శ్రమను నిలువునా దోపిడీ చేస్తుందని విమర్శించారు.భారత్ న్యాయ సంహిత,హిట్ రన్ సెక్షన్ 106(1)(2) లని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసి మోటర్ వాహన చట్టం 2019ని



సవరించాలని డిమాండ్ చేశారు.అలాగే కార్మికుల పిల్లలకి స్కాలర్షిప్ లు,ఇల్లు ,ఇళ్ల స్థలాలు,ఆరోగ్య సమస్యలు పరిష్కారం చేయకుండా చట్టాలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు.పెరుగుతున్న నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని, ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, హమాలీ,కార్మికులు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దస్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రావుల మురళీ, మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, కేసముద్రం మండల కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా వెంకన్న,అయూబ్ ఖన్,తరాల సుధాకర్, బోడ విక్కి, గోపాల్ రెడ్డి, సుధాకర్, ఎండీ అలీం, ఏలెందర్, అగే చిన్న వెంకన్న, జల్లెంపల్లి శ్రీను, ఉప్పునితల శ్రీను, తారల వీరేష్,కమ్యూనిస్టు పార్టీల నాయకులు భాస్కర్ రెడ్డి, చొప్పదండి శ్రీధర్, జల్లే రాజ్ కుమార్, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్స్,గ్రామపంచాయతీ సిబ్బంది, మార్కెట్ కమిటీ సిబ్బంది, అఖిలపక్షం పార్టీల రైతు కూలి సంగం నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిద్దాం

- తొర్రూరు వామపక్ష కార్మిక, రైతు సంఘాల నాయకులు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (తొర్రూరు) ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ మద్దతు విధానాలను వ్యతిరేకించాలని వామపక్ష కార్మిక రైతు సంఘాల నాయకులు అన్నారు. కేంద్ర కార్మిక కర్షక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవార%శీ% తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో వామపక్ష రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి, ఆంధ్ర బ్యాంకు మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా నాయకులు వీరన్న, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఆలకుంట్ల సాయిలు, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చిన్నాల స్వామిలు సంయుక్తంగా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్ రంగానికి ఊడిగం చేస్తూ మతతత్వ విధానాలను అనుసరిస్తూ, కార్మిక కర్షకులు లక్షలాది కుటుంబాలను బజారు పాలు చేస్తున్న, కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికార%శీ%లోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతాంగ, కార్మిక వర్గ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని వారు ఎద్దేవా చేశారు. మోసపూరిత నినాదాలు తప్ప సామాన్య ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని, గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలను నిరసిస్తూ దాదాపు సంవత్సరం పాటు జరిగిన రైతాంగపు పోరాటానికి తలవగ్గిన కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను అమలు చేయమని హామీ ఇచ్చింది. కానీ వాటిని పూర్తిగా




ఇంతవరకు రద్దు పరచలేదు పైగా ప్రభుత్వం నిర్ణయించే రైతుల అన్ని రకాల పంటల కనీస మద్దతు ధరను భారత దేశవ్యాప్తంగా అమలు చేయటం కోసం మద్దతు ధర చట్ట%శీ% రూపం తీసుకురావాలని, రైతు సంఘాలు డిమాండ్ చేసిన ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని, అలాగే ఈ దేశానికి అన్నం పెట్టే రైతాంగానికి 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వమని కోరితే ఇంతవరకు దాని అమలుకు ఏ మాత్రం ప్రయత్నాలు జరగలేదని అన్నారు. దేశవ్యాప్తంగా కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని అన్ని రకాల కార్మికులకు ఈ చట్టాన్ని వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకోమని కోరిన ఇంతవరకు ఆ కనీస వేతన చట్టాన్ని అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని తెలిపారు.అలాగే కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేస్తూ సహజ వనరులను మొత్తం కార్పొరేట్లకు దోచి పెట్టేలా ప్రభుత్వం ఉపయోగపడుతుందని వారు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను వాళ్ళ చేతులకు అప్పజెప్పే విధంగా ప్రభుత్వం అవలంబిస్తున్నది కానీ రైతులు తమ డిమాండ్ల కోసం కదంతొక్కి చలో ఢిల్లీ కార్యక్రమం చేపడితే రైతాంగం మీద భాష్పవాయు ప్రయోగాలు సిమెంటు దిబ్బలతో ఢిల్లీ కార్యక్రమాన్ని విఫలం చేయటం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్న మొక్కబోని ధైర్యంతో రైతాంగం ఢిల్లీ సరిహద్దులలో తమ నిరసన కార్యక్రమాన్ని చేపడుతూనే ఉన్నారన్నారు. ఇటువంటి కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కనీస వేత చట్ట%శీ% అమలయ్యే వరకు అలాగే రైతాంగపు సమస్యల పరిష్కారం అయేంతవరకు ఐక్యమత్యంతో పోరాటాలు నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిఐటియు మండల కన్వీనర్ జమ్మల శ్రీను, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు తొట్టి హరీష్, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సోమిరెడ్డి, సాయిమల్లు, గణపురం లక్ష్మణ్ మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్, మంగళపల్లి ప్రసాద్, వెంకన్న, రాంనర్సయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు హనుమాన్ల రేణుక, శోభ, అరుణ, శ్రీదేవి, అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు గండి శైలజ, సాంబలక్ష్మి వెంకటలక్ష్మి మనోధర, ప్రవేట్ స్కూల్ డ్రైవర్స్ క్లీనర్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్, షరీఫ్, ప్రశాంత్, యాకూబ్, మంగళపల్లి మల్లయ్య, ఎల్లయ్య, వీరన్న, వెంకన్న, ప్రభాకర్, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గద్దల అంజయ్య, రామచందర్, మంగళపల్లి శ్యాంసుందర్, మంగళపల్లి మధు, గజ్జి యాకయ్య, అన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్లలో ప్లాట్ల విక్రయాలను నిలిపివేయాలి

## ● డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్



**సిర్పూర్, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్)** అసైన్డ్ భూములను అక్రమంగా కబ్జా చేసి, ప్లాట్లుగా విక్రయిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్. ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సిర్పూర్ నియోజకవర్గం లోని కాగజ్ నగర్ మండలం ఈస్గాంలో శివ మల్లన్న ఆలయ సమీపంలో ఉన్న సర్వే నెం. 190 లో అసైన్డ్ భూముల్లో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూములు ప్లాట్లను విక్రయిస్తున్నారని ఆరోపించారు. సాగు కోసం కేటాయించిన అసైన్డ్ భూములను ప్లాట్లుగా విభజించి విక్రయించడం నేరమన్నారు. రెవిన్యూ అధికారుల కనుసన్నలోనే ప్లాట్ల విక్రయాలు జరుగుతున్నాయని అనుమానం కలుగుతుందన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా అసైన్డ్ భూములను లేఅవుట్లుగా మార్చిన రియల్ ఏస్టేట్ వ్యాపారులపై జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులు తక్షణమే స్పందించి పూర్తి విచారణ జరుపాలని డిమాండ్ చేశారు.

**ఎస్పీఎంలో ట్రేడ్ యూనియన్ ఎన్నికలు జరుపాలి**

సిర్పూరు పేపర్ మిల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రభుత్వం వెంటనే ట్రేడ్ యూనియన్ ఎన్నికలు జరుపాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్. ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిర్పూరు పేపర్ మిల్ (ఎస్పీఎం) లో కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు శుక్రవారం ఆయనను కలిసి మెమోరండం అందజేశారు. అనంతర ఆయన మాట్లాడుతూ జేకే కంపెనీ యాజమాన్యం కార్మికుల కష్టాలు తీర్చడంలో విఫలమైందన్నారు. యాజమాన్యం కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ, హక్కులను కాలరాస్తుందన్నారు. స్థానికులకు తక్కువ జీతాలు చెల్లిస్తూ, స్థానికేతరులకు మాత్రం అత్యధిక జీతాలు చెల్లిస్తున్నారని విమర్శించారు. కార్మికుల సమస్యలపై యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే అణగతొక్కుతున్నారని అన్నారు. కార్మికులకు క్యాంటీన్ సౌకర్యం లేదన్న ఆయన ప్రమాదం జరిగితే పరిహారం చెల్లించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత లభించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఐక్యవేదిక నాయకులు నాగేశ్వరరావు, అంబాల ఓదేలు, రాజనరసయ్య, ఆనంద్ కుమార్, పొన్న రమేష్, శివప్రసాద్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# దేవన్నపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ బృందం

**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 16 (నినాదం న్యూస్)** వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు,మాజి ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు ఆదేశాల మేరకు శుక్రవారం గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్ దేవన్నపేట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ బృందం. గ్రామంలో స్మశాన, వాటిక లకు ప్రభుత్వ స్కూళ్లకు, స్మశాన వాటిక రోడ్డులకు ఇరువైపులా ముళ్లపొదలు తొలగించినారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గం యువజన కోఆర్డినేటర్ పోలేపాక అశోక్, హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నందిపాక భాస్కర్, వర్ధన్నపేట యూత్, ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు ఆవుల పవన్,65 వ డివిజన్ అధ్యక్షులు అయ్యల, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీపతి మల్లేష్, గ్రామ ఎస్సీ సెల్ నందిపాక గ్రామ ప్రధాన కార్యదర్శి సందెల మోహన్, సీనియర్ నాయకులు సందెల కొర్నెల్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## అడిషనల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన యువ నాయకుడు



**డోర్నకల్ ఫిబ్రవరి 16(నినాదం న్యూస్ )** వరంగల్ జిల్లా అడిషనల్ కమిషనర్ అడ్మిన్ గా బాధ్యతలు స్వీకరించిన గిరిజన ముద్దుబిడ్డ ఇస్లావత్ రాగ్య నాయక్ ను మరిపెడ మండలం మంగలి బండ తండా యువ నాయకుడు ధరావత్ లక్పతి నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

# అయోధ్యకు బయలుదేరిన మాజీ సర్పంచ్

**డోర్నకల్, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్ ):** కురవి మండలం లింగ్యా తండా (బి ) గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గుగులోతు రాంలాల్ నాయక్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీ రామాలయ సందర్శన కోసం గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి దైవ దర్శనార్థం బయలుదేరారు. మాజీ సర్పంచ్ రాంలాల్ నాయక్ మాట్లాడుతూ సర్పంచ్ పదవి కాలంలో ఉన్నంత రోజులు గ్రామపంచాయతీ అభివృద్ధి కోసమే అహర్నిశలు శ్రమించి పనిచేశానని,ఎలాంటి ఆటంకాలు లేకుండా పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా అయోధ్య రామాలయం రాముని దర్శనం చేసుకుంటున్నాన్నారు. రాముని ఆశీస్సులు ఎల్లప్పుడూ నాపై గ్రామ ప్రజలపై ఉండే విధంగా మొక్కుకుంటానన్నారు. ఈ వారితోపాటు భూక్యా కిషన్ నాయక్,మాలోత్ రమేష్ నాయక్,భూక్యా రవి,రూనావల్ రాజేష్ అయోధ్య రామాలయం బయలుదేరారు.



## చెన్నూరు వ్యవసాయ శాఖ అధికారుల సస్పెన్షన్...



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా చెన్నూరు డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి బాపు,మండల వ్యవసాయ శాఖ అధికారి కవిత లను సస్పెండ్ చేస్తు రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. చెన్నూరు నియోజకవర్గంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలకు ఎరువుల కేటాయింపులో వారిరువురు అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు, ఫిర్యాదులు రావడంతో కలె క్టర్ విచారణకు ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు జిల్లా జడ్ పి సిఈఓ నరేందర్ గత వారం రోజుల క్రితం విచారణ జరిపి తన నివేదికను జిల్లా కలెక్టర్,వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు అందజేశారు. విచారణ నివేదిక ప్రకారం వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఆ ఇద్దరు వ్యవసాయ శాఖ అధికారులను సస్పెండ్ చేశారు.



# కార్మికుల సమ్మె విజయవంతం

**బోథ్, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం బోథ్ నియోజకవర్గం లో కార్మికుల సమ్మె విజవంతం అయింది. ఇచ్చోడ, బోథ్, తాంసీ, తలమడుగు, సిరికొండ, నేరడిగొండ, గుడిహట్నూర్, మండల కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత పథకాన్ని ప్రవేశపెట్టాలని..అంబేద్కర్ విగ్రహానికి పూల దండ వేసి దీక్షా స్థలి నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు..ఎ ఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య మాట్లాడారు కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తామని మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిస్తామని అన్నారు. కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మెకు మద్దతుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బొరంచు శ్రీకాంత్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బూర్గుల మల్లేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సేడ్మకి ఆనందరావు, బ్లాక్ అధ్యక్షులు మహిముద్ ఖాన్ గారు, ఇచ్చోడ మండల అధ్యక్షులు కల్లెం నారాయణ రెడ్డి గారు బోథ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరి లక్ష్మణ్, బోథ్ నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ ముస్తఫా, కోటేష్, లక్ష్మన్న , యూత్ మండల అధ్యక్షుడు నౌషాద్, జిల్లా కార్యదర్శి భీమ్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చోలే ప్రభాకర్, సాదుల్ల, మధుకర్, బిల్డింగ్ అదర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రేణిగుంట సురేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జైపాల్,, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# గ్రామీణ భారత్ బంద్ విజయవంతం...




**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్)** సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం,సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం దేశ వ్యాప్త కార్మికుల సమ్మె,భారత్ బందులో భాగంగా సిఐటియు కార్యాలయం నుండి శ్రీరాంపూర్ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద కేంద్ర ప్రభుత్వ బిజెపి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం. ప్రజా,కార్మిక సమస్యలు పట్టించుకోకుండా దేశంలోనిప్రజలను, రైతులను,కార్మికులను,వ్యవసాయ కూలీలను ప్రమాదంలోకి నెట్టే చట్టాలను తీసుకొచ్చి పెట్టుబడిదారులకు,కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే విధంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వానికి ఆర్థిక వనరులైన ప్రభుత్వ రంగ సంస్థలను,ఎన్ఎంపి పేరుతో మౌలిక వస్తువులను లీజు పేరుతో ప్రైవేటికరణ చేస్తుందని,దేశంలో ఉన్న కార్మికులకు కనీస వేతన,ఉద్యోగ భద్రత,పెన్షన్,ఈఎస్ఐ లాంటి మౌలిక సదుపాయాలు కల్పించకుండా కార్మికులను కేంద్రం శ్రమదోపిడికి గురిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్,చంద్రశేఖర్, మహేందర్,రమేష్,లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్‌లో విద్యార్థి ఆత్మహత్య.....

● ప్రేమ వ్యవహారమే కారణమంటున్న పోలీసులు...

● విద్యార్థి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు..



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నక్షత్ర బాలుర హాస్టల్‌లో ఉరి వేసుకొని టేకం శ్రీవర్ధన్ అనే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జిల్లాలో సంచలనం రేకెత్తించింది. మంచిర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక మిమ్స్ కళాశాలలో ఇంటర్ బైపిసి రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి శుక్రవారం తన హాస్టల్ గదిలోని ఫ్యాన్ కు టవల్ తో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడడం తోటి విద్యార్థులను తీవ్రంగా కలిచివేసింది. కాగా మృతుడు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తుమ్మిగూడ గ్రామస్తుడిగా పోలీసులు నిర్ధారించారు. అయితే ప్రేమ వ్యవహారమే ఆ విద్యార్థి ఆత్మహత్యకు కారణమని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేశారు. హాస్టల్ లో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడానికి గల కారణాలు చేదించేందుకు పోలీసులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. బంధువులు మాత్రం అతను ఉరివేసుకొని చనిపోయేంత భయస్తుడు కాదని అతని మృతిపై అనుమానాలు ఉన్నాయని అంటున్నారు. పోలీసులు పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థి ఆత్మహత్య విషయమై మంచిర్యాల పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంటర్నేషనల్ సైన్స్ ఒలంపియాడ్స్‌లో ఐపీఎస్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ...




**సుల్తానాబాద్, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశా లకు చెందిన విద్యార్థులు ఇంటర్నేషనల్ సైన్స్ ఒలంపియాడ్లో ప్రశంస నీయమైన ఫలితాలు సాధి చారు. ఈ సందర్భంగా శు క్రవారం పాఠశా లలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభి నందన సభలో ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటే టి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లా డుతూ సైన్స్ కు ప్రపంచ వ్యాప్తంగా ఒక ప్రత్యేక మైన గుర్తింపు ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**మంథని ఫిబ్రవరి 16( నినాదం న్యూస్):** పోతారం గ్రామానికి చెందిన చల్ల లింగయ్య ఇటీవల ప్రమాదానికి గురై మృతి చెందగా వారి కుటుంబాన్ని రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు,మాజీ జడ్పీటిసి చొప్పరి సదానందం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల నాయకులు చెల్కల జితేందర్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్ర మల్లయ్య,మాజీ ఎంపిటిసి బండ సమ్మయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల ఓదెలు,చెల్కల కాంతయ్య,సంగెం వెంకట్రాజం, చింతల అనిల్,ఒల్లేపు కుమార్, చల్ల కుమార్, ఇట్టం వెంకటేష్,ఉప్పు కుమార్,చల్ల శ్రీనివాస్, ఇట్టం గట్టయ్య, బత్తుల దశరథం,ఓల్లేపు కనకయ్య, బత్తుల మల్లేష్,చల్ల కొమురయ్య, బత్తుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ మరణించిన కేసులో ముగ్గురికి నిందితుల అరెస్టు

● వివరాలు వెల్లడించిన సీఐ నాగార్జున రావు, ఎస్సై అభినవ్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 నినాదం న్యూస్:** డబ్బుల అత్యాశతోనే అడవి జంతువుల వేటకు పాల్పడినట్టు నిందితులు తెలిపారని కాటారం సిఐ ఈ నాగార్జున రావు కాటారం ఎస్సై అభినవ్ తెలిపారు ఈ మేరకు శు క్రవారం అడవి జంతువుల కోసం అడవి లో విద్యుత్ తీగలు అమర్చగా కానిస్టేబుల్ ఆడే ప్రవీణ్ మరణించిన కేసులో ముగ్గురు నిందితులను శుక్రవారం సాయంత్రం అరెస్టు చూపించి వివరాలు వెల్లడించారు సిఐ ఎస్సై తో పాటు ఎస్ శ్రీనివాస్ కానిస్టేబుల్ లక్ష్మీరాజు హరికుమార్ ఇతర పోలీసు సిబ్బందితో యుక్తంగా కాటారం సిఐ కి వచ్చిన సమాచారం మేరకు నేరస్తుడైన కాటారం గ్రామానికి చెందిన ఉదయ రమేష్ ఇంటికి వెళ్లి తనిఖీ చేయగా అక్కడ ముగ్గురు వ్యక్తులు కలిసి ఉన్నది గమనించి వెంటనే వాళ్లను పట్టుకున్నట్టు తెలిపారు దీంతో విచారణ చేపట్టి కాటారం గ్రామానికి చెందిన ఉదారి రమేష్ గోగుల రమేష్ గజ్జల శ్రీనివాస్ అను ముగ్గురు నిందితులు కూలి పనులు చేసుకుని జీవిస్తారని తెలిపారు కాగా కూలి పనులు చేయగా వచ్చే డబ్బులు వారి కుటుంబ అవసరాలకు సొంత ఖర్చులకు సరిపోనందున ఏదైనా పని చేసి సులువుగా డబ్బులు సంపాదించుకోవాలనే అత్యాశతో గత రెండు సంవత్సరాల నుండి ఉదారి రమేష్ గోగుల రమేష్ గజ్జల శ్రీనివాస్ అడవి ప్రాంతంలో అడవి జంతువులను పట్టి వాటి మాంసం అమ్మితే సులువుగా డబ్బులు సంపాదించవచ్చని ముగ్గురు అనుకొని అడవి జంతువులు వచ్చే జాడలను కాటారం అడవి ప్రాంతంలో గుర్తించి కర్రలు పాతి అట్టి కర్రలకు చూపి దానికి మెయిన్ లైన్ నుండి కరెంట్ కనెక్షన్ ఇస్తూ అడవి జంతువులను పడేసి వాటి మాంసంను ఎవరికి తెలియకుండా ఎక్కువ డబ్బులకు అమ్ముకుంటూ వచ్చిన డబ్బులతో కుటుంబ అవసరాలను తీర్చుకున్నట్టు తెలిపారు కాగా ఎప్పటిలాగే ఈనెల 11 రోజున సాయంత్రం 5:30 నిమిషాలకు ముగ్గురు కలిసి జాడి రమేష్ భూమి వైపు అడవి ప్రాంతంలో అడవి జంతువులు వచ్చే జాడను చూసి సెంట్రింగ్ కు ఉపయోగించే బైండింగ్ర్ వైర్ ను తీసుకోవచ్చి జాడి రమేష్ పొలం నుండి బ్రాహ్మణ వాగు అవతలి వైపుకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం దాక అడవిలో కర్రలు పాతి అట్టి కర్రలకు వైర్ ను చూపి దానికి జాడి రమేష్ పొలంలోని కరెంట్ స్తంభం నుండి కరెంట్ కనెక్షన్ ఇవ్వగా అదే రోజు రాత్రి సుమారు 10:15 సమయంలో మావోయిస్టు పార్టీ సంచరిస్తున్నారనే సమాచారం మేరకు గ్రేహౌండ్ పార్టీకి సంబంధించిన 13 మంది సిబ్బంది కలిసి కాటారం గ్రామ శివారు అడవి ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తుండగా ఊదరి రమేష్ గోగుల రమేష్ గజ్జల శ్రీనివాస్ అడవి జంతువుల కోసం కరెంట్ సరఫరా కలిగిన 11 కెవి మెయిన్ లైన్ నుండి వైర్ ను నిర్లక్ష్యంగా అమర్చగా కానిస్టేబుల్ ఆడే ప్రవీణ్ (34) గ్రేహౌండ్ జూనియర్ కమాండర్ అతను కూబింగ్ చేస్తూ అట్టి వైర్ ను తలగగా కరెంట్ షాక్ కొట్టి చనిపోయినట్టు తెలిపారు కాగా సంఘటనకు సంబంధించిన బైండింగ్ వైర్ ను సాధీనపరచుకున్నట్టు తెలిపారు అదేవిధంగా పోలీసులు అన్ని గ్రామాల్లో అడవి జంతువుల కోసం కరెంట్ వైర్లు పెట్టి ప్రజల ప్రాణాలను హాని కలిగించే వారిపై నిఘా ఉంచినట్టు తెలిపారు కావున ఎవరైనా కరెంటు వైర్లు పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరించినచో కఠిన చర్యలు తీసుకున్నట్టు తెలిపారు సంఘటన కు సంబంధించిన నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహారించినా కాటారం సీఐ నాగార్జున రావు ఎస్సై అభినవ్ హెడ్ కానిస్టేబుల్ ఎస్ శ్రీనివాస్ కానిస్టేబుల్ లక్ష్మీరాజు హరికుమార్ ఇతర పోలీసు సిబ్బందిని కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రావు అభినందించారు.

# 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్):** వసంత పంచమి పురస్కరించుకొని జిల్లా పరిష త్ హైస్కూలు పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని బాలురు బాలికలకు డిస్టిక్ 107ఏ రీజి యన్ 2 నుండి వాసవి వనిత క్వీన్స్ క్లబ్ వారి ఆధ్వర్యములో ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నులు,స్కేల్, పెన్సిల్, ఎరేజర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మానికి రీజియన్ చైర్పర్సన్ అల్లంకి లింగమూర్తి, రీజియన్ సెక్రటరీ బాదం వాణి,జోన్ చైర్ పర్సన్ యాంసానిరమాదేవి,వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ప్రె సిడెంట్ సుమ,సెక్రటరీ కొమురవెల్లి అరుణ, పాఠ శాల హెచ్ఎం శారద టీచర్స్ బృందం,రాంప్రసా ద్, కే .శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# జంట హత్య కేసులో నలుగురికి జైలు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 16(నినాదం న్యూస్ ):** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని గుండాల గ్రామం లో అక్టోబర్ నెల 2021 రోజున రెండు వర్గాల మధ్య రాజకీయ ఆధిపత్యం లో బాగంగా జరిగిన పరస్పర దాడుల్లో అబ్దుల్ రశీద్, షేక్ రఫీక్, షేక్ రబ్బానీ మరియు షేక్ శకీల్, హకీం లతో పాటు మరికొంతమంది కలిసి గుండాల గ్రామానికి చెందిన ఎస్ కె .జహా, షేక్ జహీరుద్దిన్ లను గొడ్డలి తో నరికి చంపినారు. ఈ సంఘటనపై అప్పటి ఇచ్చోడ సీఐ వై .రమేష్ బాబు కేసు నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ చేయడం చేసారు. ఈ కేసు లో ప్రత్యక్ష సాక్షులను కోర్టు లో హాజరు పర్చగా క్రైమ్ 102/2021, క్రైమ్ 103/2021 ఇచ్చోడ పోలీస్ లు రెండు కేసులలో రషీద్, రఫిక్, రబ్బానీ,మరియు షేక్ షకీల్ లకు10 సంవత్సరాల కారాగార శిక్ష మరియు 10 వేల రూపాయల చొప్పున జరిమానా విదిస్తూ జిల్లా న్యాయమూర్తి శివ రామ్ ప్రసాద్ తీర్పు వెల్లడించారు.

# అబద్ధపు ప్రచారం చేస్తే సహించం

●ఎంపీ సోయం బాపురావు



**ఆదిలాబాద్,ఫిబ్రవరి 16(నినాదం న్యూస్):** తాను పార్టీ మారుతున్నట్లు మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని, ఇలాంటి ఆరోపణలు సహించేది లేదని ఆదిలాబాద్ ఎంపీ సోయాం బాపూరావు మండిపడ్డారు. మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ మీడియా చిట్ చాట్ లో సిట్టింగ్ ఎంపీ బాపూరావు కాంగ్రెస్ లో చేరెందుకు ట్రై చేస్తున్నారని ఆరోపించడంపై ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్బంగా రాథోడ్ రమేష్ కు పార్టీలు మారడం ఆయనకే అలవాటు ఉందన్నారు. స్వార్థం కోసం ఇంకొకరిపై నిందలు వేయడం సరికాదని, తనకు టికెట్టు వచ్చిన, రాకపోయినా బీజేపీలో చివరి రక్తపు బొట్టు వరకు ఉంటానని తేల్చి చెప్పారు. మరో సారి ఇలాంటి నిరాదరణ ఆరోపణలు చేస్తే తానేంటో చూపిస్తానని హెచ్చరించారు.